05ATP06_05ATP06.qxd 06-05-2025 PM 11:12 Page 1



## మాంచో ఫెర్రర్‌ను కలిసిన నాగార్జునరెడ్డి



మాంచో ఫెర్రర్‌కు మామిడి పండ్లు అందచేస్తున్న నాగార్జునరెడ్డి

**తాడిపత్రిటౌన్, మే 6 ప్రభాతవార్త**

అనంతపురంలోని ఆర్‌డిటి కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌ను రఫ్ నాయకుడు తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్‌డిటి సంస్థ అనంతపురం జిల్లాలో రైతులకు ఇచ్చిన మామిడి చెట్ల ద్వారా పండిన మామిడి పండ్లను ఫెర్రర్ కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఫ్ సి ఆర్ ఏ నిధుల ప్రస్తావన గురించి చర్చించగా మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారని మరోసారి అప్పై చేసే ప్రయత్నం చేస్తున్నామని ఫెర్రర్ తిప్పి రెడ్డి నాగార్జున రెడ్డి తెలపడం జరిగింది. అనంతరం కలెక్టర్ ఆఫీసు వద్ద ఉన్న ఫెర్రర్ విగ్రహము దగ్గర మీడియా సమావేశంలో తిప్పి రెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో ఆర్ డి టి సంస్థ ద్వారా లబ్ధి దారులైన అనేక మంది ప్రజలు ఎఫ్ సి ఆర్ ఏ నిధులు మంజూరు కాకపోతే తీవ్రంగా నష్ట పోయే అవకాశం ఉందన్నారు. కావునా అనంతపురం జిల్లా పర్యటనకు త్వరలో వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆర్ డి టి సంస్థ యొక్క ఎఫ్ సి ఆర్ ఏ నిధులను కేంద్రంతో మాట్లాడి విడుదల చేయించి ఆర్ డి టి సంస్థ మనుగడను కాపాడితే రాయలసీమ ప్రాంతంలో ఆర్ డి టి సంస్థ ద్వారా లబ్ధి పొందే నిరుపేదలకు ఈ ప్రభుత్వం ఎంతో మేలు చేసినట్లు అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు బాస్కర్ రెడ్డి, ఆకుల సుధాకర్, నగ రూరు రాజ్ కుమార్, నూర్ మహమ్మద్, పండ్ల తోటల రైతులు పాల్గొన్నారు.

## 13న తాడిపత్రిలో మెగా జాబ్ మేళా



జాబ్ మేళా పోస్టర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జె.సి

**తాడిపత్రిటౌన్, మే 6 ప్రభాతవార్త**

ఈ నెల 13 వ తేదీన తాడిపత్రి పట్టణం సంజీవ్ నగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఇటీవల డిగ్రీ, బిటెక్ పూర్తి చేసుకొని ఉద్యోగాల కొరకు ప్రయత్నిస్తున్న యువతకు తాడిపత్రి పట్టణంలో మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి చొరవతో ఏర్పాటు చేయనున్నారు. స్పీడ్ ఏపి, ఏపి స్కిల్ డెవలప్మెంట్ సమన్వయం తో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం సంబంధించిన పోస్టర్ ను సోమవారం ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ఆవిష్కరించారు.

## మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్ రెడ్డిని కలిసిన ఏడిసిసి బ్యాంక్ చైర్మన్

**తాడిపత్రిటౌన్, మే 6 ప్రభాతవార్త**



ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ కు మిఠాయి తినిపిస్తున్న జె.సి

తాడిపత్రి పట్టణంలోని జెసి స్వగృహంలో మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్ రెడ్డిని మంగళవారం ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ముంటిమడుగు కేశ వరెడ్డిని జె.సి ప్రభాకర్ రెడ్డి శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించారు. అనంతరం పలు అంశాల పై జె.సీతో వారు చర్చించారు.

## గుండెపోటుతో టిడిపి నాయకుడు మృతి

**తాడిపత్రిటౌన్, మే 6 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న జె.సి ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి మండలం వంగనూరుకు చెందిన టీడీపి నాయకులు కాంచన శివారెడ్డి గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్ రెడ్డి గ్రామానికి వెళ్లి శివారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు.

### రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డి పోటీల్లో

## తాడిపత్రి విద్యార్థినుల ప్రతిభ

**తాడిపత్రిటౌన్, మే 6 ప్రభాతవార్త**



ట్రోఫీ అందుకుంటున్న విద్యార్థినిలు

ఆంధ్ర కబడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడలోని సామర్లకోటలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డి పోటీలలో తాడిపత్రి పట్టణానికి చెందిన సాయి చైతన్య స్కూల్ అకాడమీ విద్యార్థినులు గౌతమి (అనంతపురం జట్టు కెప్టెన్ ) మరియు సుహానా అత్యంత ప్రతిభ చూపి అనంతపురం జట్టును మూడవ స్థానాన్ని అధిరోహించేలా తమవంతు పాత్ర పోషించారు, గౌతమి నేషనల్ క్యాంపు కు ఎంపిక కాబడింది అని కోచ్ లక్ష్మీ నరసింహ తెలిపారు.

## గీత కులాలకు కేటాయించిన మద్యం షాపులకు రీ నోటిఫికేషన్

**అనంతపురం వైద్యం మే 6 ప్రభాతవార్త**

ఫిబ్రవరి నెలలో గీత కులాలకు ప్రభుత్వం కేటాయించిన మద్యం షాపులలో నాలుగు మద్యం షాపులకు దరఖాస్తులు రాకపోవడంతో తిరిగి అదే షాపులకు రీ నోటిఫికేషను ఎక్సైజ్ శాఖ అధికారులు మంగళవారం విడుదల చేశారు డి హీరే హాళ్, రాయదుర్గం రూరల్ ,గుంతకల్ రూరల్, కంబదూరు మండలాలకు ఒక్క షాపు చొప్పున నాలుగు షాపులకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఇందులో బి హీరొయిన్ మండలంలోని షాపుకు గోండ్లకుల వ్యక్తులు రాయదుర్గం రూరల్ షాపుకు గౌడ కులానికి చెందిన వారు, గుంతకల్ రూరల్ షాపుకు గౌడ్ కంబదూరు మండలం షాపుకు ఈడిగ కులానికి చెందినవారు దరఖాస్తు చేయాలని ఈ దరఖాస్తులు మే 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు జిల్లాలోని 10 ఎక్సైజ్ స్టేషన్లో పరిధిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఆన్లైన్, ఆఫ్లైన్ పద్ధతి ద్వారా స్వీకరిస్తామని ఈనెల 17వ తేదీన ఎక్సైజ్ శాఖ సుపరింటెండెంట్ కార్యాలయంలో లాటరీ ప్రక్రియ నిర్వహించి షాపులో కేటాయిస్తామని అనంతపురం జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిండెండెంట్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

## మహిళా సంక్షేమాన్ని విస్మరించిన కూటమి ప్రభుత్వం

- వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి



విలేకర్లసమావేశంలో మాట్లాడుతున్న వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి

**అనంతపురం సిటీ, మే 6 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమిప్రభుత్వం మహిళా సంక్షేమాని న్న పూర్తిగా విస్మరించిందని వైసిపి మహిళా విభాగా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కృష్ణవేణితో కలిసి ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైసిపి పాలనలో మహిళలకు అన్ని విధాలా తోడుగా నిలిచారన్నారు. వైసిపి పాలన కంటే రెట్టింపు సంక్షేమాన్ని ఇస్తామని హామీ ఇచ్చిన కూటమినేతలు ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. కుట్టు శిక్షణ పేరుతో బిసి మహిళలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కుట్టు శిక్షణ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కూడా కల్పించక పోగా శిక్షణ, కుట్టు మిషన్ల పేరిట పెద్ద స్కామ్‌కు తెర లేపారని ఆరోపించారు. మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కృష్ణవేణి మాట్లాడుతూ చంద్రబాబు అంటేనే మోసమని..మోసం అంటేనే చంద్రబాబు అన్నారు. వైసిపి పాలనలో బటన్లు నొక్కడాన్ని ఎద్దేవా చేసిన చంద్రబాబునాయుడు నేడు 11 నెలల పాలనలో ఎందుకు బటన్లను నొక్కో లేక పోతునా న్నరని వారు ప్రశ్నించారు. బిసి మహిళలకు శిక్షణ పేరిట చేస్తున్న దోపిడిపై పోరాడుతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో వైసిపి మహిళా నాయకురాలు భూమిరెడ్డి జాహ్నవి, అంజలి, రాధాయాదవ్, పార్వతి, శోభ తదితరులు పాల్గొన్నారు.

## యాడికి పోలీసులపై జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు

**తాడిపత్రి, మే 6, ప్రభాతవార్త:**



ఏప్రెల్ 2న పోలీసులకు ఫిర్యాదు చేసిన విలేకరి రామకృష్ణ

తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేసి నెల రోజులు దాటినా, ఏఎస్పీ, ఎస్పీ, చివరికి కోర్టు అనుమతిచ్చినా నిందితులపై కేసు నమోదు చేయని యాడికి పోలీసులపై విలేకరి రామకృష్ణ సోమవారం జాతీయ మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించాడు. ఏ చిన్న నేరపూరిత చర్యకు గురైనా బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసులు ఇక్కడ చట్టవ్యతిరేకులకు, అధికార పార్టీ నాయకులకు మాత్రమే అండగా నిలుస్తున్నారు. చట్టంపై అవగాహన, గౌరవం, సామాజిక స్పృహ ఉన్న విలేకరులు చట్టవ్యతిరేకుల చర్యలకు గురైనా, ఫిర్యాదు చేసి నెల రోజులకు పైగా పోలీసు ఉన్నతాధికారుల చుట్టూ తిరిగినా స్పందించని పోలీసులు ఇక సామాన్యులకు ఏ మేరకు న్యాయం చేయగలరనే ప్రశ్న యాడికి ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఏప్రెల్ 1వ తేదీన ఇద్దరు రౌడీ షీటర్లు తనను దుర్భాషలాడుతూ, నిరాధార ఆరోపణలతో కూడిన బెదిరింపులకు పాల్పడ్డారని రాయలచెరువులో నివసిస్తున్న విలేకరి రామకృష్ణ ఏప్రెల్ 2న యాడికి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు చేసి పది రోజులైనా పోలీసులు స్పందించకపోవడంతో తమ సంస్థకు చెందిన జిల్లా స్థాయి పెద్దలు ఏప్రెల్ 10న ఎస్పీ జగదీష్‌ను కలిశారు. ఆయన ఏఎస్పీకి సూచించడంతో ఏప్రెల్ 18న ఏఎస్పీని కలిసి రామకృష్ణ మరోసారి ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో యాడికి ఎస్సై వెంకటరమణయ్య ఈ కేసును నాన్ కాగ్నిజబుల్ కేసుగా పరిగణించి ఏప్రెల్ 22న కోర్టు అనుమతిని కోరుతూ వినతిని పంపారు. పర్యవసానంగా వారిద్దరిపై కేసు నమోదుకు అనుమతిస్తూ ఏప్రెల్ 28న కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు అనుమతులు అంది వారం రోజులు దాటినా కేసు నమోదు చేయడంలో యాడికి ఎస్సై వెంకటరమణయ్య, సీఐ ఈరన్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు, రౌడీ షీటర్లకు పరోక్షంగా సహరిస్తున్నటుగానూ భావించి 5వ తేదీ(సోమవారం)దిల్లీలోని జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు(డైరీ నం.9875ఃఐన్ః2025) చేసినట్లు రామకృష్ణ తెలిపాడు.

## ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని పరిరక్షిస్తాం

- ఆర్టీసీ స్థలంలో వెలసిన బంకులు, ఆక్రమణలను తొలగించిన ఆసంస్థ అధికారులు



ఆర్టీసీ స్థలంలో బంకులను తొలగిస్తున్న ఆ సంస్థ అధికారులు



ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం.

**పామిడి, మే 06 ప్రభాతవార్త**

ఆర్టీసీ స్థలంలో వెలసిన బంకులు, ఆక్రమణలను తొలగించిన ఆసంస్థ అధికారులు మా స్థలాన్ని పరిరక్షించుకుంటామని తెలియజేశారు. గతంలో కొంతమంది ఆర్టీసీ స్థలంలో శాశ్విత నిర్మాణాలను ఏర్పరుచుకుని వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో ఇటీవల బిసిసి రోడ్డుకు ఇరువైపులా అక్రమణల తొలగింపు పేరుతో గ్రామపంచాయతీ అధికారులు అక్కడి శాశ్విత నిర్మాణాలను సైతం తొలగించిన విషయం అందరికీ తెలిసిందే. శాశ్విత నిర్మాణాలను తొలగించి మా జీవనోపాధిని దెబ్బతీశారని మాకు న్యాయం చేయాలని గత కొన్నిరోజుల క్రితం గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజాధర్బార్ కార్యక్రమంలో బాదితులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను కలిసి వాపోయారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అక్కడే ఉన్నటువంటి కార్యదర్శి గోపాల్‌ను పిలిచి వీరందరికీ అక్కడ జీవనోపాధిని కల్పించేలా కొంత వెసులుబాటు కల్పించాలని అయితే భవిష్యత్తులో రోడ్డు విస్తరణ జరిగినప్పుడు వారంతా ఏర్పాటు చేసుకునే తోపుడుబండు, బంకులు స్వచ్ఛందంగా తొలగించుకునేలా వారితో లిఖితపూర్వకంగా హామీ పత్రాలను తీసుకోవాలని ఆదేశించిన నేపద్యంలో రోజుల వ్యవధిలోనే అక్కడ ఏకంగా బంకులు వెలిశాయి. విషయం తెలుసుకున్న ఆర్టీసీ అధికారులు తమ యంత్రాంగాన్ని వెంటబెట్టుకుని బస్టాండ్ స్థలంలో ఆక్రమణలను తొలగిస్తూనే అక్కడ వెలసిన బంకులను ఆర్‌అండ్‌బి రోడ్డుకు జరిపించి తమ స్థలానికి హద్దుగా జేసిబీతో గుంతలను తవ్వించటం గమనార్హం. నిరుపేదలపై తమ జులుంను ప్రదర్శించిన ఆర్టీసీ అధికారులు బడా వ్యాపారులపై ఎందుకంత ప్రేమను ఒలకబోస్తున్నారో అంతుపట్టని విధంగా తయారైందన్నది పలువురి వాదన. అసలు ఆర్టీసీ బస్టాండ్ స్థలం ఎంత.. ఇప్పటికీ అది ఆక్రమణలకు గురికాకుండా ఉందా.. అక్కడ చుట్టూ వెలసిన భవణాలు ఆర్టీసీ స్థలంలో ఉన్నాయా.. లేక వెలుపల ఉన్నాయా.. అన్నది బహిర్గతం చేయాల్సిన అవసరం ఎంతైనావుందని పలువురు వాఖ్యానిస్తుండటం కొసమెరుపు.

## కృత్రిమ కాలుకు ఈ నెల 8న క్యాంపు

**అనంతపురం న్యూటౌన్, మే 6 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు ఈ నెల 8న నిర్వహించే ప్రత్యేక క్యాంపుకు హాజరై కృత్రిమ కాలు కొరకు కొలతలు తీసుకోవడం జరుగుతుందని కావున వారు సదరం సర్టిఫికెట్, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు ఫోటోలు-2, ఆధార్‌కార్డునకలు తీసుకుని రావాలని విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.వినోద్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## కిశోరి వికాసం ద్వారా బాలికల సర్వతోముఖాబివృద్ధి



కిశోర వికాశం కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ రాధిక

**తలుపుల,మే06,ప్రభాతవార్త:**

కిశోరి వికాసం ద్వారా బాలికల సర్వతోముఖాబివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.మండల పరిది లోని వాదలపల్లి అంగన్‌వాడీ సెంటర్ నందు కిశోరి వికాసం కార్యక్రమం నందు పాల్గొని గర్భవతులకు పౌష్టికాహారం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకే కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం,నైపుణ్యం,ఎదుగుదల,వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈదే విదంగా అన్ని మండల వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో కిశోరి వికాశం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అదే విదంగా తలుపుల-3 సెంటర్ నందు కిశోరి వికాశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కళావతి,అంగన్‌వాడీ,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

**కదిరి, మే 6 ప్రభాతవార్త**

ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్నం పిహెచ్‌సి ఎదుట ఆశా వర్కర్లయూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసును వైద్యాధికారి ప్రమీళకు అందజేశారు. ఈ నెల 20న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో కదిరి మండలంలోని ఆశాలందరూ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ మేరకు ఆశా వర్కర్లంతా ఆశ డేలో పాల్గొంటున్నట్లు వైద్యాధికారి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గౌరవాధ్యక్షులు సాంబశివ, నాయకులు ముస్తక్, ఆశాలు అంజినమ్మ, గంగులమ్మ, నాగలక్ష్మి, రమాదేవి, సరస్వతిలు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- రాయలసీమ జిల్లాల అధ్యక్షులు నరసింహులు



పోస్టు కార్డులు చూపుతున్న వాల్మీకులు

**తలుపుల, మే 06, ప్రభాతవార్త:**

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి రాష్ట్ర అధ్యక్షులు బంగారు క్రిష్ణమూర్తి ఆదేశాల మేరకు రాయలసీమ జిల్లాల అధ్యక్షులు నరసింహులు,రాష్ట్ర అధికార ప్రతినిధి శివప్రసాద్ ఆద్వర్యంలో పోష్టు కార్డుల ఉద్యమ కార్యక్రమం పులిగిండ్లపల్లి గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019లో కర్నూలులో జరిగిన మహాసభలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాటిచ్చారన్నారు.ఆ మాటను నిలబెట్టుకోవాలని పోష్టు కార్డుల ద్వారా అభ్యర్థిస్తున్నామని తెలిపారు.ధ్రానమంత్రి చొరవతో బోయల సమస్యలను పరిష్కరించాలని పోష్టు కార్డుల ఉద్యమం చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయలు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి మినరల్ వాటర్ ప్లాంట్ , ఇతర వస్తువుల వితరణ

**అనంతపురం వైద్యం మే 6 ప్రభాతవార్త**



దాతలను సన్మానిస్తున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వెంకటేశ్వర ప్రసాద్

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు 6 లక్షల విలువ చేసే మినరల్ వాటర్ ప్యూరిఫైయ్యర్ ని. సప్తగిరి క్యాంపర్ ప్రతినిధులు అందజేయగా అనంతపురం శాసనసభ్యుడు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు . అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా అసుపత్రికి 25 వీల్ చైర్స్, 50 ఆఫీస్ చైర్స్, 2 ఎయిర్ కూలర్లు ను రోగుల సౌకర్యార్థం ఇచ్చారని ఆస్పత్రి సూపరిండెండెంట్ వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేకు తెలిపారు ఈ సందర్భంగా దాతలను ఆయన అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బెనెడిక్ట, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ మల్లి కార్జున రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డిప్యూటీ అర్ఎంఒ, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రక్త నమూనాల సేకరణ

**యల్లనూరు, మే 6 ప్రభాతవార్త**



రక్త నమూనాలు సేకరిస్తున్న దృశ్యం

యల్లనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో ఫైలెరియా వ్యాధిపై రక్త నమూనాలు సేకరించారు. 6 టీములుగా ఏ ర్పడి ఒక్కొక్క టీము 50 రక్త నమూనాలు సేకరించారు. మొత్తం 6 టీములు 304 రక్త నమూనాలు సేకరించారు. అనంతరం డాక్టర్ లోకేష్ కుమార్ పీలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమము లో సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సిహెచ్ఒ మదుకుమార్, సూపర్ వైజర్ జయినుబీ,ల్యాబ్‌టెక్నీషియన్ శివప్రసాద్,ఏఎన్ శ్రీదేవి పాల్గొన్నారు.

## ఉగ్రవాద బాధితులు హిమాన్సీ నర్వాల్,ఆరతి మీనన్‌పై సోషల్ మీడియా దాడిని ఖండిద్దాం

-నేడు ఎన్జీఓ హోంలో రౌండ్‌టేబుల్ సమావేశం- ఐద్వా

**అనంతపురం మే 06 ప్రభాతవార్త**

పహల్గాం ఉగ్రవాద బాధితులు హిమాన్సీ నర్వాల్, ఆరతి మీనన్‌లపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసభ్య దాడిని ఖండిద్దామని ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి పిలుపునిచ్చారు. ఈ దాడిని నిరసిస్తూ బుధవారం సాయంత్రం స్థానిక ఎన్జీఓ హోంలో రౌండ్‌టైబుల్ సమావేశం ఏర్పాటు చేశామని, సామాజిక శ్రేయోభిలాసులు, మేధావులు, రచయితలు, ప్రజలు పాల్గొని పహల్గాం ఉగ్రవాద దాడి బాధితుల పక్షాన నిలబడదామని ఆమె విజ్ఞప్తి చేశారు.

## కిశోరి వికాసంపై అవగాహన సదస్సు




అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ జయంతి

**నల్లచెరువు, మే 6 ప్రభాత వార్త**



హాజరైన అంగన్వాడి కార్యకర్తలు

ఎదుగుతున్న దశలో వచ్చే మార్పులపై సరైన అవగాహన లేకపోవడం, సంస్కృతి, సంప్రదాయాల కారణంగా కిశోరి బాలికల వికాసానికి అవరోధం ఏర్పడుతోందని, ఆ వయస్సులో వచ్చే మార్పులపై వారికి సరైన అవగాహన కల్పిస్తే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని నల్లచెరువు సీడీపీఓ జయంతి పేర్కొన్నారు నల్లచెరువు మండల ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఖాజీ రఫీమున్నీసా ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ నందు సమావేశ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేశారు ఈ సదస్సుకు ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా, తహసీల్దార్ రవికుమార్, వెలుగు ఏపీఎం రమణప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీఓ జయంతి మాట్లాడుతూ. కుటుంబ, సమాజంలో వేళ్లూనుకున్న అనేక సమస్యల కారణంగా బాలికలు అనేక విషయాల్లో వివక్షకు, నిరాదరణకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలతో సెక్స్ వ్యాపారం గ్లోబలైజ్ అయి అత్యంత లాభదాయకంగా మారడం వలన, సరైన నియంత్రణ లేకపోవడం వల్ల ఆడపిల్లల అపహరణ, అమ్మకం ఇంకా అక్కడక్కడ జరుగుతున్నాయని ఎంపీడీఓ గుప్తా ఆందోళన వ్యక్తం చేశారు. మారిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక నేపథ్యం, నియంత్రణ లేని సామాజిక మాధ్యమాల ప్రభావంతో బాలికల సమగ్ర అభివృద్ధి, వికాసానికి ఆటంకం కలుగుతోందని తహసీల్దార్ రవికుమార్ తెలిపారు.ఆత్మ విశ్వాసంతో, ఆత్మ గౌరవంతో తమ జీవితాలను తాము నియంతీర్చుకోవడానికి అవసరమైన సానుకూల పరిజ్ఞానాన్ని అందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ రఫీమున్నీసా తెలిపారు. అనంతరం పోస్టర్లు విడుదల చేశారు. మహిళా పోలీస్ నాగమణి, అంగన్వాడీ, కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు, ఆయాలు, కిశోరి బాలికలు పాల్గొన్నారు.

## ఆర్డీటి సేవలు కొనసాగింపుకు కేంద్రం సహకరించాలి



వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఓబుళదేవరచెరువు, మే 6, ప్రభాతవార్త**

నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఆర్డీటి సేవలు నిరంతరయాంగా కొనసాగేందుకు నిబంధనలు సడిలించి సహకరించేలా కేంద్రం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ నాయకులు మంగళవారం డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర భంగా నాయకులు నరసింహులు, రామాంజినేయులు, శ్రీనివాసులు, రామక్రిష్ణ, కత్తి అనంద్‌లు మాట్లాడుతూ ఆర్డీటి సంస్థ ఎటువంటి స్వార్థం లేకుండా విద్య, వైద్యం అందిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధులు ఆర్డీటి సంస్థకు అందకుండా ఇబ్బందులు గురిచేస్తోందన్నారు. దీంతో కొన్ని వందల విద్యార్థుల భవితవ్యం అంధకారంలో పడే సూచనలు ఉన్నాయన్నారు. కనుకు కేంద్ర ప్రభుత్వం ఆర్డీటికి వస్తున్న నిధులకు ఎటువంటి ఆటంకం కలిగించకుండా నిబంధనలు సడలించి నిరుపేదల జీవితాల్లో కాంతులు నింపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రమణ, షబ్బీర్, శ్రీరాములు, గంటా శ్రీనివాసులు, లక్ష్మీపతి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి భక్తుడి ఔదార్యం

- వైద్య శిబిరంలో అన్నదానం



ఫలహారం వడ్డిస్తున్న సాయి భక్తులు

**ఓబుళదేవరచెరువు, మే 6, ప్రభాతవార్త**

మ ండలంలోని కొండకమర్లలో సత్యసాయి మొబైల్ ఉచిత వైద్య శిబిరం వద్ద వీరప్పగారిపల్లికి చెందిన సత్యసాయి భక్తుడు ఇడగుట్ట ఆంజనేయులు అన్నదానం నిర్వహించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి నెలా ఆరవ తేదీన పలు రకాల వైద్యసేవలను అందిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆరోగ్య పరీక్షలకు వచ్చిన దాదాపు 500 మంది రోగులకు, బాబా భక్తులకు ఆంజనేయులు కుటుంబ అన్నప్రసాద అందించారు. గంగులప్ప, మల్లెల ఆంజనేయులు, ఈశ్వరమ్మ, ఆశ, రామక్రిష్ణ, వెంకటేష్, సోములు సేవాకార్యక్రమాల్లో పాల్గొని తోడ్పాటునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల బాబా ఫక్రుద్దీన్



బాబా ఫక్రుద్దీన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**నల్లచెరువు, మే 6, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా బావ ఫక్రుద్దీన్ కు నియామక పత్రాలను మంగళవారం కదిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కే య స్ షానవాజ్. అందజేశారు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాలకు కదిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పట్టణ మరియు మండల అధ్యక్షులను నియమించి నియామక పత్రాలను ప్రతి మండల వారీగా సంబంధిత కదిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేఎస్ షానవాజ్ కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా నల్లచెరువు మండలం అధ్యక్షుడిగా బాబా ఫక్రోద్దీన్‌లను.. షర్మిల రెడ్డి నియమించారు మండల అధ్యక్షులు బాబా ఫక్రోద్దీన్ మాట్లాడుతూ ఈ సందర్భంగా వైయస్ షర్మిల రెడ్డి గారికి, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరరెడ్డికి, డీసీసీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ బలోపేతం కోసం చేస్తానని నన్ను నమ్మి పార్టీ అధ్యక్షులుగా కట్ట పెట్టినందుకు పార్టీ కోసం ఎల్లవేళలా కష్టపడి పనిచేస్తానని గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మంచిని, అదేవిధంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలియచేసారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 8 నుండి ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన

అమరాపురం మే6 ప్రభాతవార్త


ఆంజనేయస్వామి నూతన దేవాలయ దృశ్యం

మండల పరిధిలోని నడలుడం గ్రామం నందు ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఆంజనేయస్వామి నూతన దేవాలయం విగ్రహ పున ప్రతిష్టాపన మరియు శిఖర కలశ స్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నడలుడం వలస విరవసముద్రం గ్రామస్తులు తెలిపారు. 8న గంగాపూజ, గణపతిపూజ, నవగ్రహారాధన, 9న స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన, కలశ స్థాపన హోమం, 10న ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తిని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు, 11న ఆంజనేయ స్వామికి101 ఎడ పూజ భూతప్ప సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రతినిత్యం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారి పేర్కొన్నారు. వివిధ సంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు వాసవి జయంతి ఉత్సవాలు

అమరాపురం మే6 ప్రభాతవార్త



మండల కేంద్రమైన అమరాపురంలో వెలసిన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయము నందు బుధవారం వాసవి జయంతి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తాలు మరియు ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు తెలిపారు. నేడు సుప్రభాతసేవ, గోపూజ, బసవన్న గుడి నుండి వలస పూజ, మరియు అమ్మవారికి అభిషేక సామాగ్రి తీసుకొని రావడం, పంచామృత అభిషేకం, భజన కార్యక్రమం మహా మంగళహారతి తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఆర్యవైశ్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా మారెమ్మ దేవత వేడుకలు

అగళి, మే 6 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళి ఎస్సీ కాలనీలో మారెమ్మదేవత ఉత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా మహిళా భక్తులు మారెమ్మ దేవతకు హారతులను పట్టారు. మారెమ్మ దేవతకు గన్నేరు పూలు, చలువపిండితో హారతి, వేపాకుతో దీపాలను అలంకరించి మారెమ్మదేవత చుట్టూ ప్రదక్షిణ చేశారు. వందలాది మంది మహిళా భక్తులు ఈ హారతులను పట్టుకుని ఊరేగింపుగా వెళ్లారు మహా మంగళ హారతి అనంతరం హాజరైన భక్తులకు కాలనీ వాసులు విందుభోజనాన్ని ఏర్పాటు చేశారు.

## ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతం

అగళి, మే 6 ప్రభాతవార్త


ఆపరేషన్ అయిన వారి నుంచి యోగ క్షేమాలు తెలుసుకుంటున్న జడ్పిటిసి

అగళి మండలంలో ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండు మల తిప్పేస్వామి, జడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో అగళి ఉన్నత పాఠశాలలో ఉచితకంటి వైద్య శిబిరం జరిగింది. శిబిరం ద్వారా 130 మంది కంటి ఆపరేషన్ల కోసం ఎంపిక కాగా, వారిని బస్సులో శంకర్ కంటి ఆసుపత్రి బెంగళూరుకు పంపించారు. అక్కడ ఆపరేషన్ అయిన అనంతరం తిరిగి బస్సు ద్వారా అగళికి చేర్చారు. ఆపరేషన్ అయిన వారిని జడ్పిటిసి, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షులు కెంచ యాదవ్‌లు పరామర్శించారు. ఆపరేషన్ బాగా జరిగిందా అని అవ్వా తాతలను అడిగి తెలుసుకున్నారు. కంటి అద్దాలను సత్వరమే పంపిణీ చేస్తామని తెలిపారు.

## ఊజీ మాత్రలు మింగి వ్యక్తి మృతి

చెన్నేకొత్తపల్లి, మే, 06(ప్రభాతవార్త


ఈశ్వరయ్య ఫైల్ ఫోటో..

మండల, పరిధిలోని, న్యామద్దల గ్రామానికి చెందిన, గాండ్ల ఈశ్వరయ్య,(62)సం,, చెన్నై కొత్తపల్లి తన నివాసంలో సోమవారం రాత్రి విషపు గుళికలు మింగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు, ఇది, విషయ గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తము, చెన్నై కొత్తపల్లి లోని ప్రభుత్వ,ఆస్పత్రికి తరలించారు, అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం అనంతపురం వెళ్ళమని సూచించారు, అక్కడ చికిత్స పొందుతూ ఈశ్వరయ్య మృతి చెందాడు ఈశ్వరయ్య మృతికి కారణాలు తెలియాల్సి ఉంది, మృతునికి భార్య ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు, ఉన్నారు, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కిషోరి వికాసం బాలికలకు అవగాహన కార్యక్రమం

చెన్నేకొత్తపల్లి, మే, 06(ప్రభాతవార్త


కిషోరి బాలికలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం..

చెన్నై కొత్తపల్లి మండలం మేడాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం1లో మంగళవారం కిషోరి వికాసం కార్యక్రమంలోకిషోరి బాలికలకు సెషన్2 అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా రుతుస్రావంపరిశుభ్రత గురించి చర్చించారు కిషోర్ బాలికలు అందరితో ఈ వీడియో లింక్ షేర్ చేసి తప్పనిసరిగా చూడమని ప్రోత్సహించారు కిషోర్ బాలికలు వ్యక్తిత్వ వికాసం పైన పోషకాహారం పైన సమాజంలో ఎలా మెలగాలి ఆరోగ్యపరంగా ఆర్థికపరంగా సామాజికపరంగా ఎలా నడుచుకోవాలి అన్నా అంశాలపై అవగాహన కల్పించారు,ఇంతే కాకుండా పలు ముఖ్యమైన అంశాలు గురించి వారికి క్షుణ్ణంగా వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఈశ్వరమ్మ, మహిళా పోలీస్ భాగ్య,ఆయా, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని నిలిపివేసిన అధికారులు


తల్లిదండ్రులకు సిఐ కౌన్సిలింగ్ ఇస్తున్న దృశ్యం

గుత్తి, మే 6 ప్రభాతవార్త

పట్టణంలోని దాసరివీధిలో ఓమైనర్‌బాలికకు వివాహం జరుపుతున్నారన్న సమాచారంమేరకు ఐసిడిఎస్‌అధికారులు కాలనీకి చేరుకుని బాల్య వివాహాన్ని నిలిపి వేశారు. దాసరి కాలనీకి చెందిన రమణ, లక్ష్మి దంపతుల కుమార్తెను అదే కాలనీకి చెందిన వెంకట ప్రతాప్ అనే యువకునికి ఇచ్చి ఈనెల 8న స్థానిక ఆంజనేయస్వామి దేవస్థానంలో వివాహంజరిపేవిధంగా నిర్ణయించారు. విషయంతెలుసుకున్న ఐసిడిఎస్, రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కాలనీకి వెళ్లి ఇరు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్య వివాహం వల్ల జరుగు అనర్థాల గురించి వారికి వివరించారు. బాల్య వివాహ నిరోధక చట్టంపై వారికి అవగాహన కల్పించి స్థానిక సీఐ వెంకటేశ్వర్లు ఎదుట హాజరు పరిచారు. ఎట్టకేలకు వివాహాన్ని నిలిపివేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగేశ్వరి, జిల్లా బాలల పరిరక్షణ సమితి రమాదేవి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ల పంపిణీలో కోట్ల అవినీతి పై ధర్నా

గుత్తి, మే 6 ప్రభాతవార్త


వైకాపా నేతలు ధర్నా చేస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం బీసీ మహిళలకు పంపిణీ చేస్తున్న కుట్టు మిషన్ల టెండర్ లో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని నిరసిస్తూ వైకాపా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూరుబీ, పార్టీ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు వరలక్ష్మి యాదవ్, ఎంపీపీ విశాలాక్షి మాట్లాడుతూ 230కోట్ల టెండర్లలో 167కోట్లమేర అవినీతి జరిగిందని ఆరోపించారు. వాస్తవానికి కేవలం 73 కోట్ల రూపాయల మాత్రమే వ్యయం అయిందన్నారు. మహిళలఅభ్యున్నతికి కృషిచేస్తామని డబ్బా కొట్టు కుంటున్న ప్రభుత్వం ఈ రీతిన అవినీతికి పాల్పడడం అమానుషమని వారు విమర్శించారు. అనంతరం డిప్యూటీతహశీల్దార్ లలితకువినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తిరుపాలమ్మ, కౌన్సిలర్లు హసీనా, రూతమ్మ, వాల్మీకిశివ, వరదరాజులు, రమణ, రమేష్, పార్టీకన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రవీణ్ కుమార్, నాయకులు సివి రంగారెడ్డి, గురు ప్రసాద్ యాదవ్, రంగస్వామి, రమేష్ రెడ్డి, రాము యాదవ్, కిరణ్, షఫీ, ప్రసాద్, బ్రహ్మకుమార్, రంగస్వామి, తదితరు పాల్గొన్నారు.

## సేవ్ ఆర్ డి టి

- కదం తొక్కిన ప్రజా సంఘాలు - కూడలిలో ర్యాలీ మానవహారం

బత్తలపల్లి మే 6 ప్రభాతవార్త


కూడలిలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేస్తున్న ప్రజాసంఘాలు

పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్ డి టి సంస్థకు తలెత్తిన ఎఫ్ ఆర్ సి ఏ సమస్య పరిష్కారం చేయాలంటూ ప్రజా సంఘాలు వివిధ పార్టీల నాయకులు ప్రజలు బత్తలపల్లి లో ర్యాలీ నిర్వహించి మానవహారం గా ఏర్పడి సేవ్ ఆర్డిటి అంటూ నినదించారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు ఎఫ్ఆర్సీఏ రెన్యువల్ చేయక పోవడం పట్ల జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలలోనూ నిరసన వెలువెత్తుతున్నాయి. పేద వర్గాలకు అండగా నిలిచి ప్రభుత్వంతో సమానంగా ఆర్థికంగా, విద్యాపరంగా అనేక రకాలుగా చేయూత అందిస్తున్న ఆర్ డి టి సంస్థకు నిధులు రాకుండా చేయడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఎఫ్ఆర్సీఏ రెన్యువల్ చేయాలని, లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు మరింత పెంచుతామని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. ఆర్డిటికీ మద్దతుగా స్థానిక ఫాదర్ ఘాటు వద్ద నుంచి ప్రధాన కూడళ్లలో వందలాది మందితో ర్యాలీ నిర్వహించిన అనంతరం నాలుగు రోడ్ల కోడలు మానవహారంగా ఏర్పడి ఆర్డిటికీ అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం తాసిల్దార్ స్వర్ణలతకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, ఎస్సి జన సంఘం జాతీయ అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప, దండోరా లక్ష్మన్న, ఏపీ రైతు సంఘము జిల్లా ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ రాంప్రసాద్, బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే వినయ్ కుమార్, నిడిగాళ్ళు ధను, బత్తలపల్లి తాడిమర్రి మండల ఆర్డిటి ఉపాధ్యాయులు వీరనారప్ప, రామకృష్ణ సుదర్శన్, కాటమయ్య, సిడిసి సంఘం మహిళా సభ్యులు, ఆర్డిటి ద్వారా లబ్ది పొందిన అన్ని గ్రామాల ప్రజలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులతో ఆటో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పాల్గొన్న వారికి దణికొండ వెంకటరమణ మజ్జిగ అందించారు.

## చట్టాలపై కార్మికులకు అవగాహన తప్పనిసరి

ధర్మవరం సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు



కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

బత్తలపల్లి, మే 6 ప్రభాతవార్త

వివిధ రంగాలలో పనిచేయుచున్న కార్మికులు ప్రభుత్వం నిర్దేశించిన కార్మిక చట్టాలతో పాటు, సమాజ హితం కోసం ఏర్పాటుచేసిన చట్టాలను తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ధర్మవరం సీనియర్ సివిల్ కోర్టు జడ్జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం హైకోర్టు ఆదేశాలు, జిల్లా జడ్జి ఉత్తర్వులు మేరకు మే డే వారోత్సవాలను పురస్కరించుకొని ధర్మవరం సీనియర్ సివిల్ జడ్జి టి. వెంకటేశ్వర్లు న్యాయ విజ్ఞాన సదస్సు లో భాగంగా వెల్పుమడుగు జి ఆర్ సిల్క్ ఫ్యాక్టరీ నందు పని చేయుచున్న కార్మికులను ఉద్దేశించి పలు విషయాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టంలో యాజమాన్యం కార్మికులకు కల్పించవలసినటువంటి నియమ నిబంధనలు, కార్మికులకు యాజమాన్యం కు మధ్య ఉండవలసిన సమన్వయం గురించి, ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి ఆర్ పి ఎస్ ఐ గోవింద్, ధర్మవరం లేబర్ ఆఫీసర్ నరేష్ కుమార్, అడ్వకేట్ బాల సుందరి, ప్యార లీగల్ వాలంటరీ షామీర్ భాష, కోర్టు సిబ్బంది, ఫ్యాక్టరీ యాజమాని జింక రామాంజనేయులు, ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు పాల్గొన్నారు.

## సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద సిహెచ్‌ఓల 9వ రోజు నిరవధిక సమ్మె


శాంతియుత నిరసన నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు

శ్రీ సత్య సాయి జిల్లా వైద్యం మే 6 ప్రభాతవార్త:

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ మిషన్ కింద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా పనిచేస్తున్న ఉద్యోగులు గత రెండు సంవత్సరాలుగా జీతాభత్యాల విషయంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా, మంగళవారం సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నిరవధిక సమ్మెను కొనసాగిస్తూ 9వ రోజుకు చేరుకున్నారు.6 సంవత్సరాలు పూర్తి చేసిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను క్రమబద్ధీకరించా లని,ఎన్ హెచ్ ఎం లోని ఇతర ఉద్యోగుల మాదిరిగానే 23 ఇంక్రిమెంట్ ఇవ్వా లని,నెల జీతంతో పాటు ఇన్సెంటివ్ అందించాలని, ప్రతిసంవత్సరం 5 ఇంక్రిమెంట్ కల్పించాలని, ఆర్థిక, ఆర్థికేతర సమస్యలకు పరిష్కార హామీ ఇవ్వాలి అన్న డిమాండ్లపై ప్రభుత్వం స్పందించని పరిస్థితుల్లో, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు శాంతియుతంగా నిరసనలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

# అందరిదీ ఒకే గొంతుక 'సేవ్ ఆర్డీటీ-లాంగ్ లీవ్ ఆర్డీటీ'..!

- కేంద్రానికి తెలిసేలా 12న సామూహిక ధర్నా లేదా భారీ ఎత్తున నిరాహార దీక్షలు
- రౌండ్ టేబుల్ సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి
- కేంద్రం ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్దరించాలని ముక్తకంఠంతో డిమాండ్
- హాజరైన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఎస్సీ, ఎస్టీ, విద్యార్థి, ప్రజా, స్వచ్ఛంధ సంస్థలు





రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, చేతులెత్తి ఐక్యతను చాటుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు, స్వచ్ఛంధ సంస్థల నాయకులు

ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త

అమ్మ లాంటి ఆర్డీటీ సంస్థను పరిరక్షించుకోవడానికి అందరిదీ ఒకే గొంతుకగా 'సేవ్ ఆర్డీటీ-లాంగ్ లీవ్ ఆర్డీటీ' నినాదంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.బసవరాజు అధ్యక్షతన మంగళవారం ఆర్డీటీ స్వచ్ఛంధ సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ (ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) పునరుద్దరించాలన్న డిమాండ్‌తో రౌండ్ టేబుల్ సమావేశం జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన పాటు ఉరవకొండ, వజ్రకరూరు ఎంపీపీ ఎం.నంసింహులు, ఆర్.దేవిబాయి, కాంగ్రెస్ పార్టీ నుంచి అబ్బాస్ రెహమాన్, టి.సుధాకర్, సీపీఎం నుంచి ఎం.క్రిష్ణమూర్తి, ఎస్.మధుసూదన్, జి.విరుపాక్షి, సీపీఐ నుంచి జె.మల్లికార్జున, ఎం.బి.చెన్నరాయుడు, డి.సుల్తాన్, జైకిసాన్ ఫౌండేషన్ నుంచి నాగమల్లి ఓబులేష్, ఆపద్బాంధ ట్రస్టు నుంచి వేల్పుల మురళి, లయన్స్ క్లబ్ నుంచి ఎం.సి. జయకృష్ణ, టి.గణేష్‌బాబు, ఏపీటీఎఫ్ నుంచి సాకే భాస్కర్, బి.హనుమప్ప, ఆది రాజేష్, ఎంఆర్‌పీఎస్ నుంచి ఎం.బెంజిమన్, మీనుగ రమేష్‌బాబు, బంజారా సంఘం నుంచి ఎస్.కె.సుబ్రమణ్యం నాయక్, విద్యార్థి విభాగం నుంచి సాకే పురుషోత్తం, ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక నుంచి మధుకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఆర్డీటీ, సత్యసాయి సేవా సంస్థలు చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి ఎందరో మహణీయులు ఎన్నో రకాలుగా పోరాడారని ప్రజల జీవన ప్రమాణాలు పెంపు, పేదల అభ్యున్నతికి విన్సెంట్ ఫె ర్రర్ స్థాపించిన ఆర్డీటీ సంస్థ ఎనలేని కృషి చేస్తూనే ఉందన్నారు. జిల్లాలో నిరుపేదలకు 30వేలకు పైగా ఇళ్లను కట్టించి ఇచ్చిందన్నారు. లక్షలాది మందికి ఉచిత వైద్య, విద్యను అందిస్తోందని కరోనా విపత్కర సమయంలో ఆర్డీటీ సంస్థ అందించిన సేవలు అజరామరం అన్నారు. పేద ప్రజలు విన్సెంట్ ఫెర్రర్‌ను దేవుడిలా కొలుస్తున్నారని అలాంటి ఆర్డీటీ సంస్థ సేవలు కొనసాగించడానికి ఆటంకంగా మారిన ఎఫ్‌పీఆర్‌ఏను కేంద్రం వెంటనే పునరుద్దరించాలన్నారు. ఇందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఆర్డీటీ సంస్థ చేసిన సేవలముందు చిన్న పొరపాట్లు కొలమానం కాదని కేంద్రం గుర్తించాలన్నారు. తాము కూడా విషయాన్ని పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు. ఈనెల 12న కనీసం 1,000 మంది ధర్నా లేదా నిరసన దీక్షలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. అందరూ సేవ్ ఆర్డీటీ నినాదంతో కలిసి రావాలని, మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా కేంద్రంపై ఒత్తిడిని పెంచుదామన్నారు. ఆయా పార్టీలు, సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆర్డీటీకు కేంద్రం ఎఫ్‌సీఆర్‌ఏను వెంటనే పునరుద్దరించాలని ముక్తకఠంతో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బోయ సుశీలమ్మ, ఎం.అశోక్‌కుమార్, గోవిందునాయక్, ఈడిగ ప్రసాద్, రాయంపల్లి ఎర్రిస్వామిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మూలగిరిపల్లి ఓబన్న, కె.గోవిందు, ఏ.సి.ఎర్రిస్వామి, ఎస్.తిప్పయ్య, సుద్దల వెంకటేశ్వర్లు, బి.ఆసీఫ్, వసంతమ్మ, కె.శేఖర్, నరేష్, సర్పంచులు ఎం.జగదీష్, మోనాలిసా, మేకల సిద్దప్ప, శ్రీరాములు, యోగేంద్రరెడ్డి, కౌలు రైతు సంఘం నాయకులు పెద్దముష్టూరు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మినరసింహస్వామిను దర్శించుకున్న జిల్లా ఎస్పీ పి.జగదీష్

- ఆలయ మర్యాదలతో స్వాగతం, సన్మానించి తీర్థప్రసాదాలు అందజేత

ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త


లక్ష్మినరసింహస్వామిను దర్శించుకున్న జిల్లా ఎస్పీ పి.జగదీష్‌ను శాలువాకప్పి సన్మానించి శఠగోపంతో ఆశీర్వదిస్తున్న అర్చకుడు. చిత్రంలో ఈఓ సాకే రమేష్‌బాబు ఉన్నారు

మండల పరిధిలో ని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి వారిని మంగళవారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ దర్శించుకున్నారు. ఎస్పీ ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు అర్చకులతో కలిసి మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఎస్పీ ఆలయ ప్రధాన ఆలయంలో లక్ష్మినరసింహస్వామిను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఈఓ ఎస్పీ పి.జగదీష్‌ను శాలువాకప్పి పూలమాలతో సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. ఆలయ అర్చకులు ఎస్పీకు క్షేత్ర విశిష్టతను తెలియజేశారు. ఆలయ వెంట స్థానిక పోలీసులు ఉన్నారు.

## వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు రూ.లక్ష విరాళం అందించిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

- విగ్రహం ఏర్పాటుకు సహకారం అందిస్తామని భరోసా

ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త


వాల్మీకి విగ్రహం ఏర్పాటు కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

మండల పరిధి లోని ఆమిద్యాల గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటుకు కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు లక్ష రూపాయలు విరాళం అందించారు. మంగళవారం గ్రామానికి చెందిన విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు జిల్లా కేంద్రం అనంతపురంలోని ఎస్ఆర్సీ కార్యాలయంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును కలిశారు. ఎమ్మెల్యే స్వగ్రామం ఆమిద్యాల కావడంతో కమిటీ సభ్యులు వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటుకు సహకారం కోరగా ఎమ్మెల్యే స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు సి.రామాంజినేయులు, బి.సి.మారెన్న, కొట్టం సుంకన్న, జంగడి శ్రీరాములు, బావిగడ్డ ఆనంద్, బి.గంగన్న తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

## రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకోండి...!

ధర్మవరం రూరల్ మే 6 ప్రభాతవార్త


మట్టి నమూనాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి ముస్తఫా

రైతులందరూ వేసవికాలంలో భూసార పరీక్షలు చేయించుకోవాలని ధర్మవరం మండల వ్యవసాయ శాఖ అధికారి ముస్తఫా రైతులకు సూచనలు అందించారు. మంగళవారం మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామంలో కొంతమంది రైతుల పొలాల్లో మట్టి నమూనాల సేకరించి పరిశీలించడం జరిగిందని వ్యవసాయ అధికారి ముస్తఫా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి రైతు వేసవికాలంలో మట్టి నమూనాలు పరీక్షించుకోవాలని వాటి వలన భూసార ఫలితాలను బట్టి ఎరువులువినియోగించుకోవాల్సిందిగా ఆయన సూచించారు. దీనివల్ల పెట్టుబడి ఖర్చు తగ్గడంతో పాటు నేల ఆరోగ్యము కాపాడడానికి వీలవుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తో పాటు గ్రామ సర్పంచ్ బాబయ్య, ఉద్యాన సహాయకుడు భార్గవ్ రైతులుపాల్గొనడం జరిగింది.

## కిషోర్ వికాసం కోసమే సమ్మర్ క్యాంపులు

ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు- హాజరైన ఏసిడిపిఓ గీత బాయ్, ఐసిపిఎస్ కౌన్సిలర్ శివలత, ఉప సర్పంచ్ కమలాకర్

గోరంట్ల మే 6 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఏసిడిపిఓ.


సమ్మర్‌క్యాంపులో నోటుపుస్తకాలు పంపిణీచేస్తున్న దృశ్యం.

కిశోర బాలికలకు సంబంధించి వేసవి సెలవుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం గోరంట్ల మండలం లో మలసముద్రం గ్రామం లో మలసముద్రం పంచాయతీ ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి అధ్యక్షతన ,ఐసీడీఎస్ ఆధ్వ ర్యంలో నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీడీపీఓ గీతా బాయి ఐసీపీస్ కౌన్సిలర్ శివలత మరియు ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ కిషోర్ వికాసం సమ్మర్ క్యాంప్ ప్రతి గ్రామ వార్డు నందు కిషోర్ బాలికలకు ముఖ్యంగా 15 18 సంవత్సరాల గల అమ్మాయిలకు గ్రూప్స్ ఏర్పాటు చేసి ప్రతి మంగళవారము మరియు ప్రతి శుక్రవారం రోజున ఆ పరిధిలో ఉండే మహిళా పోలీస్ ఏఎన్ఎం, అంగన్వాడి వర్కర్ మరియు వివో హెచ్ కలిసి దాదాపు 12 అంశాల పైన ముఖ్యంగా విద్య యొక్క ప్రాధాన్యత, సంపూర్ణ ఆరోగ్యం,రుతు పరిశుభ్రత, పోషకాహా రం ,మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, ఆత్మరక్షణ, యోగ మరియు జీవనోపాధి అవకాశాలు, సైబర్ మరియు ఆన్లైన్ భద్రత, ఆర్థిక నిర్వహణ మొదలగు అంశాల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 10 వ తేదీ వరకు ఏ రోజు ఏ టాపిక్ వారితో డిస్కషన్ చేయాలని ఈ సమ్మర్ క్యాంప్ అంతా పరిపూర్ణంగా చేయాలని ఎం ఎస్ కె లకు మరియు అంగన్వాడి టీచర్లకు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎం ఎస్ కె మోనిక కిశోర బాలికలకు గ్రూపులు తయారు చేసి వారి వివరాలు నమోదు చేసుకున్నారు. ఐసీడీఎస్ సిబ్బంది కిశోర బాలికలకు బుక్స్,పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు ,టీడీపీ లీడర్ నాగవర్ధన్ రెడ్డి అంగన్వాడి టీచర్లు మహిళా సంఘం సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్లతో పొంచి ఉన్న ప్రమాదం ..!!

ఇళ్ల ముందే 3 సింగిల్ ఫేజ్ ట్రాన్ఫార్మర్లు

భయాందోళన చెందుతున్న కుటుంబ సభ్యులు

వేరే చోటుకు మార్చాలని అధికారులకు విన్నపం

గుంతకల్లు,మే 6,ప్రభాతవార్త

పట్టణ శివారులోని ధోనిముక్కల రోడ్డు సుంకలమ్మ దేవాలయ సమీపంలో కేశవ హోటల్ పక్కన 3 సింగిల్ ఫేజ్ ట్రాన్స్ఫార్మర్లు ఇళ్ల ముందు ఉండడంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు. రెండు ఇళ్ల గడప ముందు ట్రాన్స్ఫార్మర్లు ఉండిపోయాయి. అలాగే వాటి పక్కనే కేశవ హోటల్ నిర్వహిస్తున్నారు. దీంతో గాలివానతో కూడిన మెరుపులు వచ్చినప్పుడు ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనగా ఉంటుందని కుటుంబ సభ్యులు, హోటల్ యజమానితో పాటు హోటల్ కి వచ్చే జనాలు చెబుతున్నారు. అంతేకాకుండా పిల్లలు ఇంటి ముందు స్వేచ్ఛగా ఆడుకోవడానికి లేకుండా ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి తోడు విద్యుత్ తీగలు ఇంటి మీదనే వెళ్లడంతో మరింత ఆందోళనకు గురవుతున్నారు. గతంలో కూడా పలువురి ప్రజాప్రతినిధులకు విన్నవించినా సమస్యను పరిష్కారం చేయలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్లను మరో చోటుకు మార్చాలని హోటల్ యజమాని కేశవ, కుటుంబ సభ్యులు షేక్షావలి, మన్సూర్ కోరుతున్నారు.

## ఆర్డిటి సేవలను పునరుద్ధరించాలి

కొత్తచెరువు, మే 6 ప్రభాతవార్త.

తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో సేవలందిస్తున్న ఆ ర్డీటి సంస్థకు నిధులను అందించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని వైకాపా మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రం ఆర్డిటి సంస్థకు ఎఫ్ఆర్సిఏ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి శంకర్ బేల్దారి ఎల్లప్ప వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

# 20న ఆశా వర్కర్ల సమ్మె

లేపాక్షి, మే06 ప్రభాతవార్త:


ఆశా వర్కర్ల సమ్మె నోటీస్ అందజేస్తున్న దృశ్యం

మండలంలోని ఆశా వర్కర్స్ ఈనెల 20వ తేదీన సమ్మెకు వెళుతున్నట్లు లేపాక్షి పీహెచ్సి వైద్యాధికారి వెంకట చిరంజీవికి సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల సంఘం నేత రాధ , పద్మ , సత్యవతి లు మాట్లాడుతూ తమను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలనన్నారు. ఒప్పంద జీవోలను విడుదల చేయాలన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ సాధనకు కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈనెల 20వ తేదీన సమ్మెలో కి వెళ్తున్నట్టు ఆశా వర్కర్ల సంఘం నేతలు తెలిపారు.

# 57 ప్యాకెట్లు పిడిఎఫ్ బియ్యం పట్టివేత

చెన్నేకొత్తపల్లి, మే, 06(ప్రభాతవార్త


పోలీసులకు పట్టుబడిన సబ్సిడీ బియ్యం వాహనం దృశ్యం

మండల పరిధిలోని ప్యాదిండి గ్రామంలో మంగళవారం, అక్రమంగా తరలిస్తున్న, పిడిఎస్ సబ్సిడీ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, పోలీసులు తెలిపిన వివరాలు మేరకు, చెన్నేకొత్తపల్లి పోలీసులకు రాబడిన సమాచారం మేరకు, మంగళవారం,ఎస్సై, సత్యనారాయణ, తోపాటు మరి కొంతమంది పోలీసులు ప్యాదిండి గ్రామం వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు సోదాలు చేపట్టారు,ఈ క్రమంలో ధర్మవరం వైపు నుండి బులోరా వాహనం వెళ్తా ఉండగా,ఆపి పోలీసులు తనిఖీ చేశారు, అందులో 57 పాకెట్లు బియ్యం ఉన్నట్లు గుర్తించారు, వాహనంలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా,బెంగళూరుకు సబ్సిడీ బియ్యాన్ని తీసుకెళుతున్నట్లు పోలీసుల విచారణలో నిందితులు అంగీకరించారు, బియ్యం బస్తాలు ఉన్న బొలెరో వాహనాన్ని సీజ్ చేసి నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# కొండూరులో ఎస్ఐ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్

## అనుమానితుల ఇళ్లను తనిఖీ చేసిన పోలీసులు

లేపాక్షి, మే 06 ప్రభాత వార్త :


కొండూరులో కార్డెన్ నిర్వహిస్తున్న పోలీసులు

మండల పరిధిలోని కొండూరు గ్రామంలో మంగళవారం ఎస్ ఐ నరేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా అనుమానిత వ్యక్తుల ఇళ్లతోపాటు , రౌడీ షీటర్ లు ,ట్రబుల్ మాంగర్స్ , ఇళ్లను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాల రికార్డులను పరిశీలించారు.అక్రమంగా మదం అమ్మే నివాసాలను తనిఖీలు నిర్వహించారు. బీసీ, ఎస్సీ కాలనీలలో అనుమాన స్పద


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగ ఎస్ఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా పెంచి పోషించాలన్నారు. అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించి వారిపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పిల్లలను చక్కగా చదివించి క్రమశిక్షణతో ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఆత్మహత్యలకు ప్రేరేపితమైన కారణాలను ఎస్ఐ వివరించారు. ఆత్మహత్యల సమస్యలకు పరిష్కారం కాదన్నారు. అనుమానితులు గ్రామంలో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.గ్రామంలో ప్రధాన కూడలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అవసరమైతే ఇంటి ముందు భాగంలోకూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సర్ఫుద్దీన్, లేపాక్షి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిటి సేవలను పునరుద్ధరించాలి

గుత్తి, మే 6 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో సేవలందిస్తున్న ఆ ర్డీటి సంస్థకు నిధులను అందించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు భారీ ర్యాలీ నిర్వహించాయి. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే విగ్రహం నుండి అంబేద్కర్ పార్క్‌వరకు ర్యాలీచేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కేంద్రం ఆర్డిటి సంస్థకు ఎఫ్ఆర్‌సిఏ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజికసేవా కార్యకర్తలు గద్దల మస్తానప్ప, నాగరాజు, వైకాపానాయకులు భీమలింగ, జిఎం బాష, మహిళా సంఘం నాయకురాలు జయమ్మ, నాగరాజు, ఈశ్వరయ్య మస్తాన్ ,అరుణ్, అంజలి, రామకృష్ణ, మస్తానప్ప, తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు

# రాకెట్ల పీహెచ్‌సీలో ఆశ డే కార్యక్రమం

## - వివిధ అంశాలను వివరించిన వైద్యాధికారి డాక్టర్ పావని

ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో మంగళవారం ఆశ డే కార్యక్రమం జరిగింది. ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ అనే అంశంపై పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పావని అవగాహన కల్పించారు. తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండి 6 సంవత్సరాల వయసు వచ్చే వరకు పిల్లల సంరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్యవంతమైన బాల్యం కోసం మంచి సంతులిత పోషక ఆహారం, ఆరోగ్యకర అలవాట్లు, పరిశుభ్రత, స్వీయ సంరక్షణ తదితర అంశాలను తెలియజేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు, బాల్య వివాహాలు జరుగకుండా చూడాలని, కిల్కారి మొబైల్ సందేశాలు గర్భిణీలు వినేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆశ డే కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారిణి డాక్టర్ పావని

# గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి

## - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

శ్రీసత్యసాయి జిల్లా, మే 6, ప్రభాతవార్త ప్రతినిధి:


సమీక్షాలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

గృహ నిర్మాణ ప్రాజెక్టులను వేగవంతం చేయండి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని కాన్ఫరెన్స్ హాలు నందు గృహ నిర్మాణ పనులకు సంబంధించి పురోగతిపై హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, హౌసింగ్ డిఇలు, ఈఈలు, ఏఈఈ, సిఎల్‌టిసి అధికారుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జూన్‌లో సామూహిక గృహప్రవేశాలు నిర్వహించి, మూడు లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలనే ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రణాళికను జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు జిల్లాలో జూన్ 12 తేదీ నాటికి 10 368 ఇళ్లు పూర్తి చేయాలి, వాటిలో 7020 ఇళ్లు ఇంకా పూర్తికాలేదు. గృహనిర్మాణ ప్రాజెక్టుల నిర్మాణానికి వేసవి అనుకూలంగా ఉన్నందున వారి లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డీఈఈ లు సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని ఆదేశించారు. మండల స్థాయిలో కూడా సంబంధిత మండల అధికారులు ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందించే అదనపు సాయం కింద తెలిపిన విధంగా ఉండనుంది ఎస్‌సిలకు రూ. 50 వేలు,బిసిలకు రూ.50 వేలు,ఎస్‌టిలకు రూ. 75 వేలు, పివిటిజిలకు రూ. 1 లక్ష రూపాయలురాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం ప్రత్యేక జీవో ద్వారా అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 466 మంది లబ్ధిదారులు పై రుణాలు స్వీకరించారని తెలిపారు.జిల్లాలో 8 మండలాలు గృహ నిర్మాణంలో చాలా వెనకబడి ఉన్నాయని, కదిరి అర్బన్, ధర్మవరం అర్బన్, లేపాక్షి, రామగిరి, సోమేందపల్లి, హిందూపురం, కొత్తచెరువు, సంబంధిత హౌసింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, లక్షలను అధిగమించే విధంగా మీరు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు టి శంకర్ లాల్ నాయక్, జి శ్రీనివాస్, బి శివ కుమార్ నాయక్, కే వెంకటరమణారెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలు సజావుగా నిర్వహించండి

## -డిఆర్ఓ విజయ సారథి

పుట్టపర్తి (కలెక్టరేట్), మే 6, ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ విజయసారథి

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని డిఆర్ఓ విజయ సారథి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ నందు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలు ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీఎవీ, సయ్యద్ మోలా, డి.ఎస్.పి, విజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ మే నెల 12వ తేదీ నుండి జరగబోవు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఎలాంటి పొరపాటులకు తావివ్వకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు. జిల్లా ఇంటర్మీడియట్అధికారి సయ్యద్ మౌలా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉదయం 36 సెంటర్‌ల యందు, మధ్యాహ్నం 22సెంటర్ల యందు పరీక్షలు జరుగును. 20పోలీస్ స్టేషన్లయందు ప్రశ్నాపత్రాల నిలువ చేయబడుతున్నాయి. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ లు, సిటింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేయబడ్డాయి. జిల్లా పరీక్ష నిర్వహణ కమిటీ మెంబర్లుగా రామరాజు, చెన్నకేశవ ప్రసాద్, శ్రీనివాసులు, డిస్ట్రిక్ట్ బల్క్ ఇన్చార్జిగా వెంకటేశ్వర ప్రసాద్‌లు నియమించబడినట్లు తెలిపారు. విద్యార్థులకు త్రాగునీటి, ఫస్ట్ ఎయిడ్ సెంటర్, పరీక్షల సమయంలో ఏ విద్యార్థి కూడా సెల్ ఫోన్లు తీసుకొని రాకూడదని, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి జిరాక్స్ షాపులు అనుమతించబడవు, పటిష్టమైన బందోబస్తు ద్వారా పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ ఉండే విధంగా విద్యుత్ శాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారి సంపత్ కుమార్, లేబర్ అధికారి సూర్యనారాయణ, విద్యాశాఖ అధికారి లింగన్న, పోస్టల్ శాఖ అధికారి విజయ్, రవాణాశాఖ అధికారి హీనయతుల్లా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈశ్వరాంబ దినోత్సవం

## - వస్త్రదానం, భక్తులకు అన్నదానం, అలంరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త


సత్యసాయి బాబా మాతృమూర్తీ ఈశ్వరాంబ చిత్రపటానికి పూజలు నిర్వహించిన దృశ్యం

సత్యసాయిబాబా మాతృమూర్తి ఈశ్వరాంబ దినోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం వైశాఖ శుద్ధ నవమి మంగళవారం ఉరవకొండలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. పట్టణంలోని సత్యసాయిబాబా దివ్య అవతార ప్రకటన క్షేత్రంలో బాలసాయి బాబా విగ్రహంతో పాటు ఈశ్వరాంబ చిత్రపటానికి అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం బాల వికాస్ పిల్లలచే ర్యాలీ, బ. జన


పేదలకు వస్త్రదానం చేస్తున్న దృశ్యం


నృత్యం చేస్తున్న చిన్నారులు

మందిరంలో పూజలు నిర్వహించారు. సత్యసాయి సంస్థల ఉమ్మడి రాష్ట్ర పూర్వ అధ్యక్షులు దివంగత డాక్టర్ ఎన్.అంజనయ్య కుటుంబ సభ్యులు పారా రాధమ్మ, శ్రీలక్ష్మి, లక్ష్మణరావు, జయవర్ధన్, సాయిలత 80 మందికిపైగా పేదలకు వస్త్రదానం చేశారు. మధ్యాన్నం భక్తులకు నారాయణ సేవ (అన్నదానం) నిర్వహించారు. కాగా ఈశ్వరాంబ దినోత్సవం సందర్భంగా బాల వికాస్ విద్యార్థుల భజన, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# చిన్న, పెద్దముష్టూరు కౌలు రైతు సంఘం కమిటీల ఏన్నిక

## - సీసీఆర్‌సీ కార్డులు అందరికీ అందించాలన్న నాయకులు


పెద్దముష్టూరులో నిర్వహించిన కౌలు రైతు సంఘం సమావేశం దృశ్యం

ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నముష్టూరు, పెద్దముష్టూరు గ్రామాల్లో కౌలు రైతు సంఘం నూతన కమిటీలను మంగళవారం ఎన్నుకున్నట్లు చేసినట్లు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగారెడ్డి, బాలరంగయ్య, జిల్లా నాయకులు పెద్దముష్టూరు వెంకటేశులు తెలిపారు. చిన్నముష్టూరు కౌలు


చిన్నముష్టూరులో కౌలు రైతు సంఘం నూతన కమిటీ దృశ్యం

రైతు సంఘం కమిటీ అధ్యక్షులుగా గంగన్న, కార్యదర్శిగా ముండ్ల రామాంజినేయులుతోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. పెద్దముష్టూరు కౌలు రైతు సంఘం కమిటీ అధ్యక్షులుగా శీనప్ప, కార్యదర్శిగా రవికుమార్, సహాయ కార్యదర్శిగా తిప్పయ్య, కోశాధికారిగా మారెన్న, కమిటీ సభ్యులుగా కిష్టప్ప, హరి, ఆదిలక్ష్మిలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులందరికీ అన్నదాన సుఖీభవ కింద 20వేల రూపాయలు అందించాలన్నారు. నూతన కౌలు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, సీసీఆర్‌సీ కార్డులను కౌలు రైతులందరికీ ఇవ్వాలని, రాయితీతో విత్తనాలు, ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.

# లక్ష్మినరసింహుని హుండీల ఆదాయం రూ.10.96 లక్షలు

## - 48 రోజులకు సమకూరిందన్న ఆలయ ఈఓ సాకే రమేష్‌బాబు


హుండీ లెక్కింపును పరిశీలిస్తున్న పర్యవేక్షణ అధికారి వన్నూరుస్వామి, ఆలయ ఈఓ సాకే రమేష్‌బాబు సిబ్బంది

ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయ హుండీల ఆదాయం 10,96,642 రూపాయలు సమకూరిందని ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు తెలిపారు. గత మార్చి 18 నుండి భక్తులు 48 రోజుల్లో శ్రీవారికి, కొండ కింద ఉద్భవలక్ష్మి అమ్మవారికి హుండీల ద్వారా సమర్పించిన కానుకలను దేవాదాయ ధర్మాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వన్నూరుస్వామి పర్యవేక్షణలో మంగళవారం లెక్కిండం జరిగిందన్నారు. హుండీలో రెండు అమెరికన్ డాలర్లు, వెండి మిశ్రమం వస్తువులు 2,600 గ్రాములు, బంగారం మిశ్రమం వస్తువులు 11 గ్రాముల 100 మిల్లీ గ్రాములు వచ్చాయన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో గుంతకల్లు హనుమాన్ సేవా సమితి సభ్యులు, ఉరవకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది, కెనరా బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ, జెడ్పీ నిధులు కేటాయించండి

## - మంత్రి పయ్యావుల కేశవ్‌కు విన్నవించిన చాబాల మాజీ సర్పంచ్ సి.ఎర్రిస్వామి

ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త


మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందిస్తున్న చాబాల గ్రామ మాజీ సర్పంచ్ సి.ఎర్రిస్వామి తదితరులు

వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ, జెడ్పీ నిధులు కేటాయించాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు గ్రామ మాజీ సర్పంచ్ సి.ఎర్రిస్వామి కోరారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని రాంనగర్‌లో మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన గ్రామస్థులతో కలిసి మంత్రికు ఈ మేరకు వినతిపత్రం అందించారు. గ్రామంలోని స్వాగత తోరణం వద్ద నుండి ఉన్నత పాఠశాల వరకు 800 మీటర్లు సీసీ రోడ్డు నిర్మించాల్సి ఉందని మంత్రికు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగమూర్తి, నాయకులు ఎన్.మహేష్, చంద్రశేఖర్, కె.రాంబాబు, మూర్తి, ఎల్లప్ప, నాగరాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య సంరక్షణ అలాగే వైద్య విధానం పై ఆశ వర్కర్లకు అవగాహన కార్యక్రమం

చెన్నేకొత్తపల్లి, మే, 06(ప్రభాతవార్త


ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం దృశ్యం

ఆరంభ బాల్య సంరక్షణ అలాగే వైద్య విధానం పై వి.ళీ. గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రవి నాయక్, ఆధ్వర్యం లో మంగళవారం, నెలవారి ఆశా సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భం గా ప్రారంభ బాల్య సంరక్షణ అలాగే వైద్య విషయంపై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించడం అలాగే వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వేసవి కాలంలో, వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు . వీళిళీ యొక్క ప్రాముఖ్యతను, ఓఆర్ఎస్ తీసుకుంటే కలిగే లాభాలను తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గోవిందమ్మ, శబీవి పద్మావతి, హెల్త్ అసిస్టెంట్లు వెంకటేష్, విష్ణువర్ధన్, మహిళ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్‌పిని సత్కరించిన ఎస్‌సికార్పోరేషన్ డైరెక్టర్

పుట్టపర్తి, మే 6, ప్రభాతవార్త


జిల్లా ఎస్‌పికి అంబేద్కర్‌చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఎస్‌సి కార్పోరేషన్ డైరెక్టర్ గంగాదన్, నాయకులు

శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి వి.రత్నను ఎస్‌సి కార్పోరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ ఘనంగా సత్కరించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పిని ప్రత్యేకంగాఇ కలుసుకొని పుష్ప గుచ్చం అందించి డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేర నియంత్రణలో రాష్ట్రంలోనే శ్రీసత్యసాయి జిల్లా రెండవస్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడమే కాకుండా సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల దినోత్సవంలో వచ్చిన ఫిర్యాదులను స్వయంగా పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించడంలో తనదైన శైలిలో ముద్రవేసుకున్నారని కొనియాడారు. జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న కేసులను చేదించి రాష్ట్రస్థాయిలో అవార్డులు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో డ్రోన్లను ఏర్పాటు చేసి, ఎన్నో నేరాలు అరికట్టారని, శక్తి టీములో ఏర్పాటుచేసి వాటిద్వారా మహిళలను చైతన్యపరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాయుడు, గంగాధర్, పైపలి నరసింహులు, కుళ్లాయప్ప, చంద్రాయుడు, రంగప్ప, లోచర్ల నరసింహులు, వెంకటరాముడు, నారాయణస్వామి, రిజ్వాన్ భాషా, బాబు, నరేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న టిడిపి నేత...!

ధర్మవరం రూరల్ మే 6 ప్రభాతవార్త


తుంపర్తి పరమేష్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైయస్ షర్మిల

ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి అనుచరుడు ఏపీ ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తుంపర్తి పరమేష్ టీడీపీ నుండి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాప్తాడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సానే ఉమా రాణి ఆధ్వర్యంలో విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మంగళవారం వై యస్ షర్మిల పరమేష్ కు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుంపర్తి పరమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నా సాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# నూతన అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి కి ఆహ్వానం...


మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ని ఆహ్వానిస్తున్న ఆలయ నిర్వాహకులు విజయ్ కుమార్

ధర్మవరం రూరల్ మే 6 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలో ఈనెల 14వ తేదీ అయ్యప్ప స్వామి ఆలయం నూతనముగా ప్రారంభం సందర్భంగా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ని ఆలయ నిర్వాహకులు గురుస్వామి విజయ్ కుమార్ ఆహ్వానించారు. స్వామివారి ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన ఆలయ కమిటీ వారికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అత్తింటివేధింపులపై పోలీసులు ఫిర్యాదు...!

## ఐదుగురుపై కేసు నమోదు...!

ధర్మవరం, మే 6(ప్రభాతవార్త)

అదనపుకట్నంకోసం అత్తింటివారు వేదింపులకుగురిచేస్తున్నారని సత్యసాయి నగర్కు చెందిన విజయలక్ష్మీఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. సీఐ తెలిపిన వివరాలమేరకు... సత్యసాయినగర్కు చెందిన విజయలక్ష్మీని భర్తరవికుమార్, అత్త లక్ష్మీదేవి, మామపెద్దన్న, ఆడపడుచు పద్మావతి, మరిది పెద్దన్నలు అందరూకలిసి అదనపు కట్నం కోసం తరచూ వేధింపులకు గురిచేస్తున్నారని పిర్యాదు చేసింది. దీంతో భర్తతోపాటు అత్తమామ, ఆడపడచు, మరిదిలపై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు. తారకరామాపురంలో తారకరామాపురంలో కూడా తనను అత్తింటివారు వేధిస్తున్నారని షేక్ నఫ్రాసి పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామని టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. షేక్ నఫ్రాసిని తరచూ గొడవపడుతూ నీప్రవర్తన బాగాలేదని తిడుతూ వేదిస్తున్నారు. దీంతో ఆమె అత్తింటివారిపై ఇచ్చిన పిర్యాదు మేరకు షేక్నఫ్రాసి భర్త మహమ్మద్వలీ, అత్తమామలు జుబేదా, ఫకృద్దీన్, మరిదిమసూద్వలీ, జీలన్లపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విడపనకల్లు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విడపనకల్లు, మే 6 ప్రభాతవార్త :


పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పూర్వ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న విద్యార్థులు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విడపనకల్లు 20062007 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఇటీవల పాఠశాల ఆవరణలో కన్నుల పండుగలా జరిగింది. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యార్థి దశలో కలిసి చదువుకున్న మిత్రులు, ఇప్పుడిప్పుడే వివిధ రంగాల్లో స్థిరపడి, సంవత్సరాల తరువాత మళ్లీ ఒకే వేదికపై స్నేహితులను, గురువులను కలుసుకున్న విద్యార్థుల ఆనందానికి అవధులు లేవు. ఈవేడుకకు ఆనాటి ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, రఘురాం, వెంకట రమేష్, వేణు గోపాల్, అరవింద్ భాష మరియు హాస్టల్ వార్డెన్ జగన్నాథ్ ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు.ఈసందర్భంగా పూర్వవిద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయంగా సరస్వతి విగ్రహ మండప గోపుర నిర్మాణానికి రూ.50,000విరాళంఅందజేశారు. సభా కార్యక్రమం ఆనందభరితంగా సాగింది. విద్యార్థులు తమగురువులను ఘనంగా సత్కరించి,నాటిజ్ఞాపకాలను పునఃస్మరించుకున్నారు. ఉపాధ్యాయులు తమ ఆశీర్వచనాల్లో విద్యార్థులు ఇంకా ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ పూర్వ విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సమక్షంలో మొక్కలునాటారు. ఇది విద్యార్థుల నిస్వార్థసేవాభావానికి నిలువెత్తు ఉదాహ రణగా నిలిచింది. ఈఆత్మీయ సమ్మేళనం పూర్వ విద్యార్థులకు మరియు ఉపా ధ్యాయులకు మరపురాని అనుభూతిని మిగిల్చింది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని అందరూ ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనియాడారు.

# రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ

అమరాపురం మే6 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద గతంలో డబ్బులు కట్టిన రైతులకు స్ప్రేయర్లను మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ మండలంలో డబ్బు కట్టిన రైతులకు 26 హెచ్ టిపి స్ప్రేయర్లు పంపిణీ చేయడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి అమర్నాథ్, రైతు సేవ కేంద్రాల అధికారులు రంగనాథ్, పవిత్ర ,మహాలక్ష్మి,మాజీ సర్పంచ్ ప్రకాష్, టిడిపి నాయకులు మంజునాథ్, వివేక్,రైతులు పాల్గొనడం జరిగింది.

